క్లుప్తంగా

పంటలు ఎండుతున్నా పట్టించుకోరా?



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

చిన్నకోడూరు(సిద్దిపేట): సిద్దిపేట ప్రాంతంలో రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్‌లు ప్రారంభించి ఐదేళ్లు గడుస్తున్నా చెరువులు, కుంటలకు కాల్వలు తవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు ఆరోపించారు. ప్రాజెక్టుల నుంచి కాల్వలు తవ్వి చెరువులు, కుంటలు నింపాలని కోరుతూ మంగళవారం రైతులతో కలిసి అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. కాల్వలు తవ్వి చెరువులు, కుంటలు నింపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, జయంత్, గణేశ్, పరశురాములు, రాజు, రైతులు పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్ డిపోలో విషాదఛాయలు

గజ్వేల్‌రూరల్: అందరితో కలుపుగోలుగా ఉంటూ విధుల్లో సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్న ఓ ఆర్టీసీ బస్సు కండక్టర్ గుండెపోటుతో మృతి చెందడంతో జీపీపీ(గజ్వేల్–ప్రజ్ఞాపూర్) ఆర్టీసీ డిపోలో విషాదం అలుపుముకున్నది. జీపీపీ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం.. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో గల జీపీపీ ఆర్టీసీ డిపోకు సుమారు నాలుగేళ్ల క్రితం కండక్టర్ పంపరి భిక్షపతి హకీంపేట ఆర్టీసీ డిపో నుంచి బదిలీపై వచ్చారు. నాలుగేళ్లుగా జీపీపీ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ భిక్షపతి మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఎన్సాన్‌పల్లిలో జరిగిన భిక్షపతి అంత్యక్రియల్లో జీపీపీ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, ఎస్‌టీఐ కనకలక్ష్మి, టీఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్, నాయకులు నర్సింలు, భిక్షపతి, మల్లేశం, అంబదాస్, శ్రీరాములు, మల్లేశం, ఎల్లారెడ్డిలు పాల్గొని, బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ సంతాపం వ్యక్తం చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




దాచారంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి(సిద్దిపేట): పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకే సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బెజ్జంకితో పాటు మండలంలోని దాచారం, నర్సింహుల పల్లె, కల్లెపెల్లి, గుండారం గ్రామాల్లో ఆయన పర్యటించి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సబిత, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ములుగు(గజ్వేల్): మండలంలోని తున్కిబొల్లారం గ్రామంలో మంగళవారం వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, బాపురెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి జుబేర్‌పాషా, మండల ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందిస్తున్న ఎంపీ, తదితరులు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డి సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్, అక్బర్‌పేట–భూంపల్లి మండలాలకు చెందిన 166 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌లతో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, ఎంపీపీ గజ్జెల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, ఏఎంసీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, బీఆర్ఎస్ నాయకులు లింగం, నాలుగు మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

హుస్నాబాద్‌రూరల్: నర్సరీలో మొక్కలు ఎండకుండా చర్యలు తీసుకోవాలని డీఎల్పీవో రాజీవ్‌కుమార్ అన్నారు. మంగళవారం పందిల్ల గ్రామంలో నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంపై కార్యదర్శికి తగు సూచనలు చేశారు. అనంతరం పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి ఇంటి పన్నులు, నల్లా పన్నులను వందశాతం పూర్తి చేయాలని చెప్పారు. వీరి వెంట సర్పంచ్ రమేశ్, కార్యదర్శి శ్రీనివాస్‌లు ఉన్నారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సైన్స్ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



దుబ్బాకటౌన్: బహుమతులతో విద్యార్థులు



హుస్నాబాద్: ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

శాస్త్ర విజ్ఞానంతోనే దేశాభివృద్ధి

- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం
- వివిధ ఎగ్జిబిట్స్‌తో ఆకట్టుకున్న విద్యార్థులు



దుబ్బాక: విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను వీక్షిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దుబ్బాక: శాస్త్ర విజ్ఞానమే దేశాభివృద్ధికి పునాది అని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చంద్రయ్య అన్నారు. మంగళవారం వడ్డేపల్లి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీ.వీ. రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బేగంపేట పాఠశాల హెచ్‌ఎం నజియా తబస్సుం, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులున్నారు.

హుస్నాబాద్: విద్యార్థులు విద్యతో పాటు పరిశోధన రంగం వైపు దృష్టి సారించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్, సీవీ రామన్ పాఠశాల, కేరళ హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులు వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, పాఠశాలల హెచ్‌ఎంలు అబ్దుల్ మన్నన్, నారాయణరెడ్డి, రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలకు నాందిపలకాలి

తొగుట(దుబ్బాక): విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని ఎంపీడీవో శ్రీధర్ సూచించారు. మండలంలోని ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేటలో గల వివిధ పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిట్స్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్లను అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, ఓఎస్‌డీ బాలరాజు, కౌన్సిలర్లు అరవింద్ రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, బ్రహ్మం, తదితరులు తిలకించి, విద్యార్థులను అభినందించారు. పట్టణంలోని ఐరిస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో మండల విద్యాధికారి యాదవరెడ్డి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, విద్యార్థుల ఎగ్జిబిట్లను తిలకించారు.

సిద్దిపేటఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మంగళవారం సీవీరామన్ జీవిత విశేషాలు, రామన్ ఎఫెక్ట్, ఆయన పరిశోధనలపై విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ శ్రేయస్సు కోసం, ప్రపంచ శాస్త్రం అనే అంశంపై వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డిని, అధ్యాపకులను సన్మానించి కానుకలను అందించారు.

మిరుదొడ్డి(దుబ్బాక): శాస్త్రవేత్త సర్ సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు విజ్ఞానం వైపు అడుగులు వేయాలని భూంపల్లి ఎస్‌ఐ గంగరాజు కోరారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్ పరికరాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జగదీశ్వర్, సైన్స్ టీచర్లు శ్రీనివాస్, పద్మావతితో పాటు టీచర్లు రవిశేఖర్, దయాసాగర్, ప్రకాశ్, వినయ్, వెంకట్‌రెడ్డి, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: దుబ్బాక పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు సైన్స్‌పై వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అలాగే ధర్మాజీపేటతో పాటు పలు పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు తమలోని నైపుణ్యాన్ని చాటి కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీవీ ఉమాశశి అన్నారు. పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు వివిధ రకాల ప్రాజెక్టులను రూపొందించగా వాటిని తిలకించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శార్వాణి, డాక్టర్ ఉమారాణి, సౌజన్య, మంజుల, సరోజ, వీరయ్య, రమణారెడ్డి, జ్యోతి, సుమలత, భావన, నందిని, కవిత, కనకరాజుల పర్యవేక్షణలో 200 మంది విద్యార్థినులు తాము రూపొందించిన ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు.

పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సవరణలు చేపట్టాలని, గతంలో కొనుగోలు చేసిన భూములకు సాదాబైనామ ప్రారంభించి రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ భూములకు పక్కాగా పట్టాలు ఇచ్చి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలన్నారు. ఏళ్ల తరబడి కబ్జాలో ఉండి పంటలు పండించుకుంటున్న రైతుల భూమికి మోకా పంచనామా నిర్వహించి పాస్‌బుక్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో బాధిత రైతులతో కలసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు భూమయ్య, సీపీఐ కొమురవెల్లి మండల కార్యదర్శి కుడికాల బాలమోహన్, మండల నాయకులు మల్లం అంజయ్య, కొంక ఎల్లయ్య, తాడూరి వెంకట్ రెడ్డి, ఆతుకూరి కనకయ్య పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న రాజమౌళి దంపతులు

నాచగిరీశుడి సేవలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్

వర్గల్(గజ్వేల్): నాచగిరి లక్ష్మీనృసింహ క్షేత్రాన్ని మంగళవారం గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి దంపతులు దర్శించుకున్నారు. తమ పెళ్లిరోజు సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదం అందజేసి సముచిత సన్మానం చేశారు.

అ'పూర్వ' సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

దుబ్బాక: దౌల్తాబాద్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989–90లో పదో తరగతి విద్యార్థులు మంగళవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 33 సంవత్సరాల తర్వాత మళ్లీ వారందరూ ఒకచోట కలుసుకొని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులను నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అశోక్, శ్రీనివాస్, శివ దయాల్, రాజయ్య, వెంకన్న, మంగమ్మ, సరిత, పద్మ, ప్రేమలత, తదితరులున్నారు.

అందరూ కలిసి మెలసి ఉండాలి



నంగునూరు(సిద్దిపేట): మాట్లాడుతున్న సారయ్య

నంగునూరు(సిద్దిపేట): కుల వివక్ష పాటించకుండా అందరూ కలిసి మెలసి ఉండాలని ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య గ్రామస్తులకు సూచించారు. మంగళవారం జేపీ తండాలో పౌరహక్కుల దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి, ఆర్ లింగం సివిల్ రైట్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం సారయ్య మాట్లాడుతూ.. గ్రామాల్లో కులవివక్ష పాటించినా, జోగిని వ్యవస్థను ప్రోత్సహించినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భిక్షపతినాయక్, ఎంపీటీసీ జ్యోత్స్న, నర్సింహారెడ్డి, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని కొత్త దొమ్మాటలో మంగళవారం రెవెన్యూ అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.కె.ఆరీఫా పాల్గొని పౌరులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ముచ్చంతుల వినోద, కార్యదర్శి, ఎస్సీ హాస్టల్ వార్డెన్, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జోడోయాత్రను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

అక్కన్నపేట(హుస్నాబాద్): హుస్నాబాద్ నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టనున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై ఆయన వివరాలను వెల్లడించారు. మార్చి 01వ తేదీన కట్కూర్ క్రాస్‌రోడ్డు వద్ద రాత్రి 9 గంటల వరకు చేరుకొని అక్కడే బస చేస్తారన్నారు. 02వ తేదీన ఉదయం వరంగల్ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకుంటారని, ఆ తర్వాత 10 గంటల వరకు గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టులను సందర్శించి భూ నిర్వాసితులతో మాట్లాడతారన్నారు. కట్కూర్ క్రాస్ వద్ద 03 గంటలకు పాదయాత్ర ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు హుస్నాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని అక్కడే కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారన్నారు. పార్టీ కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో కదిలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డిలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వర్మ, సర్పంచ్ ముత్యాల సంజీవ్‌రెడ్డి, నాయకులు బొలిశెట్టి శివయ్య, జంగపల్లి అయిలయ్య, రాంబాబు, భానోతు భాస్కర్‌నాయక్, రమేశ్, చింతాల మల్లారెడ్డి, శ్రీనివాస్, దాము, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి

గజ్వేల్‌రూరల్: బట్టలను కుడుతూ ఉపాధి పొందుతున్న దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలని మేర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. టైలర్స్ డే సందర్భంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ ఆలయం నుంచి ఇందిరా పార్కు చౌరస్తా, ఆంధ్రా బ్యాంక్ సమీపం నుంచి తిరిగి సీఎం మినీ క్యాంపు కార్యాలయం మీదుగా ఐవోసీ నుంచి అంగడిపేట హనుమాన్ ఆలయం వరకు నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మేర సంఘం సభ్యులు మాట్లాడుతూ.. రెడీమేడ్ దుస్తులు రావడంతో దర్జీలు ఉపాధిని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమపై చొరవ చూపి ఉపాధి అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాగా మేర సంఘం కమ్యూనిటీ భవనానికి స్థలాన్ని కేటాయించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మేర సంఘం గజ్వేల్ అధ్యక్షుడు భిక్షపతి, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, నాయకులు శ్రీనివాస్, జగన్, నర్సింగరావు, మల్లేశం, బాల్‌రాజు, రమేశ్, మల్లేశం పాల్గొన్నారు.

హామీలను విస్మరిస్తున్న ప్రభుత్వం



నంగునూరు(సిద్దిపేట): మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు చేపట్టిన శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాల్లో భాగంగా జనగామ నియోజకవర్గంలో సమావేశాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముగింపు సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేశ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేస్తున్న సీఎం కేసీఆర్ నాటకాలను ప్రజలకు వివరించడానికే సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సమావేశంలో జనగామ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు శశిధర్ రెడ్డి, సురేశ్, షాదుల్లా, ఈదిరెడ్డి, శివయ్య, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమౌళి, కృష్ణారెడ్డి, బాలరాజు, సంజీవులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోహెడ(హుస్నాబాద్): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో బీజేపీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజాగోస–బీజేపీ భరోసా శక్తి కేంద్రం ముగింపు బహిరంగ సభకు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బీజేపీ చేపట్టిన ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూరు, సిద్దన్నపేట, గట్లమల్యాల, ఘణపూర్ గ్రామాల్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమారస్వామి, యాదమల్లు, తిరుపతిరెడ్డి, రజినీకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ ధర్నాకు అనుమతి ఇవ్వాలి



సీఐకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు తగ్గించాలంటూ మార్చి 6న మున్సిపల్ కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీఐ సత్యనారాయణరెడ్డికి మంగళవారం అఖిలపక్షం, జేఏసీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజల భౌగోళిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా పన్నులు విధించాల్సి ఉండగా మున్సిపల్ పాలకవర్గం ఇష్టారాజ్యాంగ తీర్మానాలు చేసి పన్ను పెంచడం సరికాదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఇంటి పన్ను చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారని, పాత పద్ధతిలోనే పన్ను వసూలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్షం, జేఏసీ నాయకులు మల్లారెడ్డి, ఆగంరెడ్డి, నర్సింగరావు, బీరయ్య, అశోక్, చిరంజీవులు, సత్యనారాయణ, భిక్షపతి, భూమయ్య, వెంకట్‌మావో, నాగరాజు, సిద్ధయ్య, అరుణ్‌కుమార్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ వెంటనే అమలు చేయాలి



విద్యుత్ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేసే వరకు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ (టీఎస్‌పీఈజేఏసీ) ఆధ్వర్యంలో నిరసన కొనసాగిస్తామని టీఎస్‌పీఈజేఏసీ కమిటీ చైర్మన్ వీరభద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. పీఆర్సీని వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ నిరసనలను ఇదేవిధంగా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో టీఎస్‌పీఈజేఏసీ కన్వీనర్ గంగాధర్, ఇంజినీర్స్, అకౌంట్ స్టాఫ్, ఓ అండ్ ఎం ఉద్యోగులు, టీఎస్‌పీఈజేఏసీ సంఘం నాయకులు ,శ్రీనివాస్‌రెడ్డి, హుస్సేన్, పాండరీ, బాలకిషన్, చంద్రారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కుతుబుద్దీన్, రమేశ్, రామ్మోహన్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **అగ్ని ప్రమాద నివారణ పరికరాల బహూకరణ**

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి మాతి కనకమల్లేశం మంగళవారం మూడు అగ్ని ప్రమాద నివారణ పరికరాలను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చదువుకున్న పాఠశాలకు నేను కొంత సాయాన్ని చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **సమస్యల పరిష్కారానికి కృషి**

చేర్యాల(సిద్దిపేట): వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పట్టణ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం వార్డు పరిధిలోని ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతను కమిషనర్ రాజేంద్రకుమార్‌తో కలిసి పరిశీలించాడు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ.. వార్డు పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, చైర్‌పర్సన్ స్వరూపరాణి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

◆ **వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం**

చేర్యాల(సిద్దిపేట): మార్చి 2వ నుంచి 5వ తేదీ వరకు ముస్త్యాల సబ్‌స్టేషన్ పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూళ్మిట్ట మండలాల పరిధిలోని అన్ని గ్రామాల వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ రత్నాచారి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. దేవన్నపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల్లో భాగంగా జనగామ 400 కే.వీ సబ్‌స్టేషన్‌లో ఎల్సీ తీసుకునే కారణంగా మార్చి 2 నుంచి 5వ తేదీ వరకు ఉదయం వ్యవసాయ కనెక్షన్లకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రాత్రిపూట సరఫరా ఉంటుందని ఈ విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని కోరారు.

◆ **వడ్డెర కులాన్ని ఎస్టీగా గుర్తించాలి**

సిద్దిపేటకమాన్: వడ్డెర కులాన్ని ఎస్టీగా గుర్తించి వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలమల్లు అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగ రాజకీయ రంగాల్లో వడ్డెరులకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, కుమార్, వెంకటేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

◆ **వసతి గృహాల వార్డెన్‌లు స్థానికంగా ఉండాలి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, హాస్టల్ వార్డెన్‌లు స్థానికంగా ఉంటూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేలా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అన్నారు. మంగళవారం ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ అభివృద్ధి అధికారి సరోజకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎస్ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేశ్‌లు ఉన్నారు.

◆ **మైనార్టీల సంక్షేమానికి కృషి**

సిద్దిపేటకమాన్: సీఎం కేసీఆర్ మైనార్టీల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని సిద్దిపేట హజ్ సొసైటీ అధ్యక్షుడు ఖముద్రీన్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం పూర్తి సబ్సిడీపై పంపించడమే కాకుండా వారికి అవసరమైన ఏర్పాట్లను కూడా చేయడం గొప్ప విషయమన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 18 మంది ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లేందుకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంకా ఎవరైనా ఉంటే మార్చి 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

◆ **దివ్యాంగ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ**

సిద్దిపేటరూరల్: జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంఘం డైరీని అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పరమేశ్వర్, ట్రెజరీ ప్రకాశ్‌గౌడ్, ఈసీ మెంబర్ రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యాన్వేశ్, జాయింట్ సెక్రటరీ కిష్టయ్య, పాల్గొన్నారు.

◆ **కాల్వ పనులు ప్రారంభం**

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు శివారులోని బెల్లంకుంటలో సరిపడా నీరు లేక చేపలు చనిపోతున్నాయని ప్రజాప్రతినిధులు, ముదిరాజ్‌లు మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకుపోయారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు మంగళవారం సాయంత్రం కాల్వ పనులను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న ఇద్దరు రైతులకు మంత్రి తన సొంత డబ్బులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

◆ **విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం వీడాలి**

గజ్వేల్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్(తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) బలపరిచిన అభ్యర్థి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి టీ.లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం గజ్వేల్ మండలంలోని వివిధ పాఠశాలల్లో మాణిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎనిమిదేళ్లుగా రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పేరుకుపోయాయని, ప్రభుత్వం చొరవ చూపకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని వాపోయారు. ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే మాణిక్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ వలీ అహ్మద్, జిల్లా కార్యదర్శి వెంకట్‌కిరణ్, నాయకులు పాల్గొన్నారు.

◆ **అన్నదాతలకు అండగా ప్రభుత్వం**

గజ్వేల్‌రూరల్: రైతు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ మల్లేశంతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, మార్కెట్ సెక్రటరీ జాన్‌వెస్లీ, డైరెక్టర్లు యాదగిరి, బాలకిషన్, మతిన్, నర్సింలు, సత్తిబాబు, ప్రవీణ్, రూబెన్, ఫ్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, పశువైద్యాధికారిణి శ్వేత, కృష్ణమూర్తి, హరిప్రసాద్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా భద్రకాళి విగ్రహ ప్రతిష్ఠ**

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లో మంగళవారం భద్రకాళి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయంలో చండీ హోమం, కుంకుమ పూజలు, లలిత సహస్రపారాయణం జరిపించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైసస్ చైర్‌పర్సన్ అయిలేని అనితలు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

◆ **కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ**

మిరుదొడ్డి(దుబ్బాక): కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన బీఆర్ఎస్ నాయకుడు గడ్డం జ్ఞానేశ్వర్‌ను మంగళవారం ఆయన పరామర్శించారు.